## ఆదర్శ 'లా' కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు

హనుమకొండ, అక్టోబర్ 18 : హనుమకొండ ప్రెస్‌క్లబ్ సమీపంలోని ఆదర్శ లా కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల సెక్రటరీ బూర విద్యాసాగర్, ప్రిన్సిపాల్ ప్రతిభ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=ADRS లింక్ ద్వారా అప్లయ్ చేసి హార్డ్‌కాపీని గడువు తేదీకి ముందు కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేసి రశీదు పొందాలన్నారు. అభ్యర్థులు అడ్మిషన్ పొందే సమయంలో మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో వచ్చి ఒరిజనల్ సర్టిఫికెట్స్ వెరిఫై చేయించుకొని ప్రిన్సిపాల్ నుంచి ఎక్‌నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. అడ్మిషన్ రోజు అభ్యర్థులు ట్యూషన్ ఫీజు KU-UDF, ఇతర రుసుములను వెంటనే చెల్లించాలన్నారు. అడ్మిషన్ పొందిన వారు ఈ నెల 26వ తేదీలోగా కళాశాలలో రిపోర్టు చేయాలని, లేకపోతే వారి అడ్మిషన్ రద్దు చేసినట్లుగా పరిగణిస్తారని తెలిపారు. ఎల్ఎల్‌బీ మూడేళ్ల డిగ్రీ కోర్సులో 63 సీట్లు, 5ఏళ్ల డిగ్రీ కోర్సులో 26 సీట్లు ఉన్నాయన్నారు. సీట్ల వివరాలకు 7330609991,7330609992 నంబర్లలో సంప్రదించాలన్నారు. 30ఏళ్ల క్రితం స్థాపించిన ఆదర్శ లా కళాశాలలో చదివిన వాళ్లలో సుమారు 32మంది న్యాయమూర్తులుగా విధులు నిర్వర్తించారన్నారు.

## బోర్డు డైరెక్టర్ల సమావేశంలో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్

సమావేశంలో పాల్గొన్న మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ, అక్టోబర్ 18 : తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 79వ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ పురోగతి, ఐటీ రంగం, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవేర్నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్క్యులర్ల అమలు, రైతు రుణ మాఫీపై సమీక్షించారు. వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, టెస్కాబ్ ఎండీ గోపి, నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్, టెస్కాబ్ సీజీఎం జ్యోతి పాల్గొన్నారు.

## కిట్స్‌లో సంశోధిని-24 ప్రారంభం

పేపర్ ప్రజెంటేషన్‌లో గౌరవ్‌కుమార్ ఆగ్రా, ప్రిన్సిపల్ అశోక్‌రెడ్డి

హసన్‌పర్తి, అక్టోబర్ 18 : విద్యార్థులు ఇంటర్న్‌షిప్ అవకాశాలను వినియోగించుకోవాలని హైదరాబాద్ జీఈ ఎలక్ట్రికల్ ఆర్‌ఎన్‌డీ సీనియర్ ప్రిన్సిపాల్, ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ గౌరవ్‌కుమార్ ఆగ్రా అన్నారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ హాల్‌లో జాతీయస్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం సంశోధిని-24 శుక్రవారం ప్రారంభమైంది. గౌరవ్‌కుమార్ ఆగ్రా, కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. స్టార్టప్‌లపై ఇన్నోవేషన్, ఇండస్ట్రీ దృక్పథంలోని ముఖ్యాంశాలను వివరించారు. అనంతరం సంశోధిని సందర్భంగా పేపర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. కిట్స్ గవర్నింగ్ బాడీ సభ్యులు, జస్టిస్ దేవీప్రసాద్, ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సభ్యులు పవన్‌కుమార్, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

## 21న సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : 2024-2026 విద్యా సంవత్సరానికి 'డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్', 'డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్'లో అర్హత సాధించి ఇంతకుముందు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకాని అభ్యర్థులు 21న సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ అబ్దుల్‌హై తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, హాల్‌టికెట్, ర్యాంక్ కార్డు, పదోతరగతి, ఇంటర్ ఒరిజినల్ మెమోలు, 4 నుంచి 10వ తరగతి వరకు చదివిన స్టడీ, కులం, ఆదాయం తదితర ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను తీసుకురావాలని, ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్‌ను ఇవ్వాల్సి ఉంటుందని, రిజర్వేషన్, మెరిట్ ప్రాతిపదికన 30న సీట్లు కేటాయిస్తారన్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 30 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు ఫీజు చెల్లించి, ఫైనల్ అడ్మిషన్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకుని 4న సీటు పొందిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని తెలిపారు.

## కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలనే పెట్టాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : హనుమకొండ బాలసముద్రంలో ప్రభుత్వం నిర్మిస్తున్న కళాక్షేత్రంలో కచ్చితంగా కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 28న హనుమకొండలో జరుగబోయే సదస్సును విజయవంతం చేయాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన కరపత్రాలను విద్యార్థి నాయకులు శుక్రవారం అంబేద్కర్ సెంటర్ వద్ద విడుదల చేశారు. టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్, ఎస్ఐఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు దూడపాక నరేశ్ మాట్లాడారు. సదస్సుకు ప్రొఫెసర్ కంచె ఐలయ్య, కళాకారుల కుటుంబసభ్యులు హాజరవుతారన్నారు. టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జరిపోతుల వంశీకృష్ణ, గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు నాగారం మణితేజ, టీఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ తాటికాయల బన్నీ, దాసరి భరత్, నేనావత్ సాయికుమార్, జయంత్, భరత్, మిట్టపల్లి వర్షిత్, జీవన్ పాల్గొన్నారు.

బండా ప్రకాశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ముదిరాజ్ నాయకులు

## బండా ప్రకాశ్‌కు ముదిరాజ్‌ల జన్మదిన శుభాకాంక్షలు

హనుమకొండ, అక్టోబర్ 18 : శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్‌ను ముదిరాజ్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిశారు. ఆయన జన్మదినం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ పాల్గొన్నారు.

## 21న వరంగల్ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 21న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చందర్ తెలిపారు. తోషిబా, టాటా ఏరోస్పేస్, రీనా ఎంజెన్‌వాల్స్ తదితర కంపెనీలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. నెలవారీ స్టైఫండ్ చెల్లించనున్నట్లు, సోమవారం ఉదయం 10.30 గంటలకు మేళాకు హాజరుకావాలని కోరారు.

# రైతు పక్షపాతి.. కాంగ్రెస్ ప్రభుత్వం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- కొనుగోలు కేంద్రం ప్రారంభం
- హాజరైన కలెక్టర్ ప్రావీణ్య

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య

మడికొండ, అక్టోబర్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ 44వ డివిజన్ కడిపికొండలో కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట్ ధరతోపాటు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రభుత్వం రూ.25వేల కోట్లను సమకూర్చినట్లు చెప్పారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు పండించిన ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, దొడ్డు రకం, సన్నరకం వడ్లను వేర్వే రుగా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజుల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని, ఎవరూ అధైర్యపడొద్దన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలనే ఉద్దేశంతో ఐకేపీలు, ప్యాక్స్‌కు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ప్యాక్స్ ద్వారా సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కోసం రూ.5లక్షల చెక్ అందజేశారు. ప్యాక్స్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

***సమస్యల పరిష్కారానికే కంట్రోల్ రూం***

హనుమకొండ: జిల్లాలో ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూంను శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం మిల్లులకు చేరే వరకు వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ఈ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఉదయం 8 నుంచి రాత్రి 8గంటల వరకు అధికారులు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు, లారీలు, గోనె సంచులు తదితర సమస్యలపై ఫిర్యాదులకు 7330751364లో సంప్రదించాలని కోరారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీసీఎస్‌వో ఉమారాణి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం మహేందర్ పాల్గొన్నారు.

***వీసీలో పాల్గొన్న కలెక్టర్***

గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-3, గ్రూప్ -2 పరీక్షలకు 83 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 మంది అధికారులను నియమించామని, పరీక్ష కేంద్రాలను పరిశీలించి వెంటనే, అప్‌లోడ్ చేస్తామని చెప్పారు. అలాగే 2 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై నేడు సాంకేతిక ప్రదర్శన

వరంగల్, అక్టోబర్ 18 : తడి, పొడి చెత్త నిర్వహణపై శనివారం సాంకేతిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సీఎంహెచ్‌వో రాజారెడ్డి తెలిపారు. అస్కీ సహకారంతో వెంకటేశ్వర గార్డెన్‌లో తడి, పొడి చెత్తల నిర్వహణపై సాంకేతిక ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. బెంగుళూరు, హైదరాబాద్‌కు చెందిన వివిధ కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయనారు. ఫంక్షన్ హాల్స్, హోటల్స్, ప్రైవేట్ హాస్టల్స్ నిర్వహకులు సాంకేతిక ప్రదర్శనలో పాల్గొని తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన పొందాలని కోరారు.

## తెలంగాణ బ్యాడ్మింటన్ జట్టు కోచ్‌గా రమేశ్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : యోనెక్స్ సన్‌రైజ్ జాతీయ సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ బ్యాడ్మింటన్ జట్టుకు కోచ్‌గా హనుమకొండ స్పోర్ట్స్ అథారిటీ బ్యాడ్మింటన్ కోచ్ కూరపాటి రమేశ్ వ్యవహరించనున్నట్లు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్ వెల్లడించారు. ఈనెల 20 నుంచి 25 వరకు చెన్నైలో ఈ సబ్ జూనియర్(అండర్-15, అండర్-17) పోటీలు జరగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, హనుమకొండ డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ రమేశ్‌ను అభినందించారు.

## తెలంగాణ వర్సిటీ వీసీగా కేయూ ప్రొఫెసర్ యాదగిరిరావు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : తెలంగాణ వర్సిటీ వీసీగా కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ యాదగిరిరావును నియమించారు. ఈ మేరకు శుక్రవారం గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో జూన్ 1, 1996లో చేరిన యాదగిరిరావు 28 ఏళ్లుగా పలు పదవుల్లో కొనసాగారు. 17 అంతర్జాతీయ సెమినార్లు, 29 జాతీయ కాన్ఫరెన్స్‌లు, 17 అంతర్జాతీయ, 29 జాతీయ పుస్తకాలను ప్రచురించారు. ఆయన ఆధ్వర్యంలో 21 మంది పీహెచ్‌డీలు పూర్తిచేశారు. కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌గా, తెలంగాణ యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీన్‌గా, కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్ఆర్ఎం డీన్‌గా కొనసాగారు. యాదగిరిరావు 2021లో బెస్ట్ అధ్యాపకుడి అవార్డు పొందారు.

## కేయూలో చెట్ల నరికివేతపై అటవీ అధికారుల సీరియస్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : కేయూలో చెట్ల నరికివేతపై అటవీ శాఖ అధికారులు సీరియస్ అయినట్లు తెలుస్తోంది. వర్సిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా చెట్లను నరికివేసి కర్ర తరలింపుపై అటవీశాఖ అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి చాంబర్‌లో అటవీశాఖ అధికారులు చర్చించారు. అటవీశాఖ నుంచి 30 చెట్లకు అనుమతి తీసుకుని 104 చెట్లను తొలగించడంపై వర్సిటీ విద్యార్థులు మండిపడుతున్నారు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా గురువారం రాత్రి కర్రను తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఇందులో టేకు కర్రలు కూడా ఉండడం విశేషం.

## 25, 26న బాలబాలికల క్రీడా ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో అండర్-19 బాలబాలికల క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి, అండర్-19 ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. మొదటి విడుత ఈ నెల 25న హనుమకొండలోని జేఎన్ఎస్‌లో అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, పుట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, నెట్‌బాల్, కరాటే, లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, సాఫ్ట్‌బాల్, క్రికెట్, స్విమ్మింగ్, 26న ఖోఖో, తైక్వాండో, బాక్సింగ్, చెస్, జిమ్నాస్టిక్స్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ, ఫెన్సింగ్ క్రీడలు, జూడో ఓ సిటీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, లేటెస్ట్ బోనోఫైడ్, ఎస్ఎస్‌సీ మెమో జిరాక్స్‌లపై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపాల్ సంతకం చేయించుకొని 25న, 26న ఉదయం 8 గంటలకు జేఎన్ఎస్‌లో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 98492 10746, 99633 36559, 80084 69219, 73864 69301, 94405 29916, 99492 71564, 90100 02889, 93953 92299లో సంప్రదించాలని కోరారు.

# ప్రైవేట్ మిల్లులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దు

- అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి
- కొత్తకొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

భీమదేవరపల్లి, అక్టోబర్ 18 : ధాన్యాన్ని మిల్లులకు అమ్మి నష్టపోవద్దని అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి కోరారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం, బాలామృతం పంపిణీపై అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. కేంద్రంలో విద్యుత్ లేదని చెప్పడంతో సమస్య పరిష్కరిస్తామని వెల్లడించారు. అనంతరం కొత్తకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లాలో 154 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, సన్నాలకు క్వింటాకు రూ. 500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. 33రకాల సన్నాలను ప్రభుత్వం గుర్తించినట్లు చెప్పారు. రైతులు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజ, సీడీపీవో స్వరూప, డీపీఎం ప్రకాశం, ఏపీడీ శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎన్‌టీ సూర్యనాయక్, ఏవో పద్మ, ఎంపీవో నాగరాజు, ఏపీఎం దేవానంద్, ఏఈవోలు సుమలత, సాధన, సీసీలు కర్నాకర్, సదానందం, నాగమణి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'విద్యారంగ సమస్యలను పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి'

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : విద్యారంగ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మండిపడ్డారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. పవన్‌కుమార్, అభిషేక్, సందీప్, రాజ్‌కుమార్, ప్రవళిక, శిరీష, మానస, అనూష పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఇంటిపై దాడి

నయీంనగర్, అక్టోబర్ 18 : కోమటిపల్లిలో నివసిస్తున్న కానిస్టేబుల్ నమిండ్ల మహేశ్ ఇంటిపై కొందరు దాడికి పాల్పడ్డారు. ఐనవోలు మండలం గర్మిళ్లపల్లికి చెందిన చిదురాల రాధికతో 2021లో అతడికి వివాహమైంది. ఇరువురు మధ్య మనస్పర్థలు రావడంతో తరుచూ గొడవలు జరిగేవి. మూడు నెలలుగా కోర్టులో కేసు నడుస్తుండగా, శుక్రవారం అమ్మాయి బంధువులు కానిస్టేబుల్ ఇంటి వద్దకు చేరుకోగా కుటుంబ సభ్యుల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. సీఐ రవి కుమార్‌ను వివరణ కోరగా, అమ్మాయి వాళ్లు కానిస్టేబుల్ ఇంటిపై దాడి చేయడం సరికాదని, ఘటనపై విచారణ చేపడుతున్నామని చెప్పారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హనుమకొండ/ దామెర/ ఐనవోలు/, అక్టోబర్ 18 : జిల్లాలో శనివారం మరమ్మతుల కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. హనుమకొండలోని నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 9గంటల వరకు, గోకుల్‌నగర్, వికాస్‌నగర్, అశోక కాలనీ, భవానీనగర్, ఇందిరానగర్, గోపాల్‌పూర్, వడ్డేపల్లి, మడికొండ, రాంపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, కేయూసీ పరిధిలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, ఆర్ఈసీ పరిధిలో ఉదయం 8 నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు హనుమకొండ టౌన్ ఆపరేషన్స్ డీఈ సాంబరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దామెర విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి దామెర, ల్యాదెళ్ల, వెంకటాపురం, సింగరాజుపల్లి, ఒగ్లాపూర్, తక్కళ్ల పహాడ్, ముస్త్యాలపల్లిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ తెలిపారు. ఐనవోలు సబ్‌స్టేషన్ పరిధి ఐనవోలు, లక్ష్మీపురం, ఒంటిమామిడిపల్లి, నాగపురం, పున్నేల్, సింగారం, కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని కొండపర్తి, ముల్కలగూడెం, నర్సింహులగూడెం, భట్టుపల్లి గ్రామాల్లో, వ్యవసాయ బావులకు శనివారం మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఐనవోలు విద్యుత్‌శాఖ ఏఈ సురేశ్ తెలిపారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 35 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
KATKURI LATHA @ RAJITHA DEVI & Others ...Opponents
**NOTICE**
To,
O-5. DEVULAPALLY RAVINDER, S/o. KRISHNA MURTHY, H.No. 3-117, Laxmipuram, Mdl: Duggondi, Warangal Rural.
O-6. KATKURI RAJITHA, W/o. K. MALLIKARJUN, H.No. 10-4-75, Girmajipet, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

నయీంనగర్/హసన్‌పర్తి, అక్టోబర్ 18 : ఇటీవల గుండెపోటుతో మరణించిన ఆంధ్రజ్యోతి క్రైం రిపోర్టర్ సుభాష్ కుటుంబసభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించారు. సీనియర్ జర్నలిస్టులు బీఆర్ లెనిన్, సదయ్య, రాజ్‌కుమార్, గడ్డం శివరాంప్రసాద్, కుమార్, హరిబాబు, అరుణ్, చల్ల సుమంత్ తదితరులు ఉన్నారు. హసన్‌పర్తి మండలంలోని పెంబర్తికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ జోరిక ధరణి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్
(లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోది స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

**స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన లోన్ నం. PHR029202199366లో 1. శ్రీ అన్వర్ అలి బేగ్ మరియు 2. శ్రీమతి యాఖుబీ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో 16.10.2024 నాటికి బకాయిలు రూ. 32,99,270/- (ముప్పై రెండు లక్షల తొంబై తొమ్మిది వేల రెండు వందల డెబ్బై రూపాయలు మాత్రమే)ను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకొబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై 04-12-2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

| | |
|---|---|
| తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే) | లేవు |
| రిజర్వు ధర (రూ.లో) | రూ. 40,61,000/- (నలబై లక్షల అరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే) |
| బయానా (రూ.లో) | రూ. 4,06,100/- (నాలుగు లక్షల ఆరు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున తెలంగాణ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా. |
| బిడ్ పెంపుదల మొత్తం | రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే) |
| బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం | శ్రీ PLV ఆచారి గారికి అడ్రస్ చేసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ - RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోది స్క్వేర్, రాణిగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద 03 డిసెంబర్ 2024న మ. 3.00 గం.వరకు. |
| బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం | వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com వద్ద ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో 04 డిసెంబర్ 2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. మధ్య. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ.వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి. |

**షెడ్యూల్-ఆస్తి వివరణ:**
SRO, వరంగల్ సమక్షంలో నమోదైన డాక్యుమెంటు నం.101/2017 గల సేల్ డీడ్ ప్రకారం శ్రీమతి మీర్జా అన్వర్ అలి బేగ్ పేరున ఉన్న ఆస్తి యొక్క సరిసమాన తనఖా.
మీర్జా అలి బేగ్ పేరున కలిగి ఉండి, 1200 చ.గజాలలో 42 చ.గజాలు భూమి అవిభాజ్య వాటాతో కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలిపి, 940 చ.అ. విస్తీర్ణంతో వరంగల్ సిటీ, హన్మకొండ, సిటిజెన్స్ క్లబ్ సమీపాన, హంటర్ రోడ్ "డ్రీమ్జ్ హోమ్స్ రెసిడెన్సీ"గా పేరొందిన బహుళ అంతస్తుల బిల్డింగ్‌లో ఫ్లాట్ నెం.206 యావత్తు, సరిహద్దులు: ఫ్లాట్ నం. 206 (1వ అంతస్తు) తనఖాపెట్టబడిన ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: కారిడార్ మరియు మెట్లు, దక్షిణం: ఖాళీ. ప్లాట్ సరిహద్దులు: తూర్పు: 33' వెడల్పు రోడ్, పశ్చిమం: 33' వెడల్పు రోడ్, ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం.35 మరియు చోక రావు ప్లాట్, దక్షిణం: 33' వెడల్పు రోడ్.
పై సదరు ఇల్లు ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, పైప్ ఫిట్టింగ్స్ మరియు వాటర్ కనెక్షన్స్ మొ. వాటితో అన్ని యాక్సెసరీస్, విండోస్, డోర్స్, సూపర్‌స్ట్రక్చర్స్ కలిగి ఉన్నది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. ఏదేని ఇతర సహాయం కొరకు కాగోరు బిడ్డర్లు శ్రీ PLV ఆచారి (మొబైల్ నం. 8885564949), బ్యాంక్ అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం.వరకు. సంప్రదించవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
తేది: 17-10-2024, ప్రదేశం: వరంగల్ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

## 23న ఇంటర్వ్యూలు

వరంగల్, అక్టోబర్ 18: నగరంలోని పోరిగుట్ట, పరకాల బస్తీ దవాఖానల్లో ఖాళీలుగా ఉన్న డాక్టర్ పోస్టుల భర్తీకి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు రూ.52వేల వేతనంతో పనిచేసేందుకు ఈ నెల 23 ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో లలితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయిన 18 నుంచి 40 ఏళ్లలోపు వయసు అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు స్టడీ, క్యాస్ట్, విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

# కేయూలో పీహెచ్‌డీ లొల్లి

కేయూ రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించి నిరసన తెలుపుతున్న పీహెచ్‌డీ అభ్యర్థులు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18 : కేయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమా లు జరిగాయని లొల్లికి దిగారు. శుక్రవారం పీహెచ్‌డీ అభ్యర్థులు రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించి ఆందోళన చేపట్టారు. అక్రమంగా పీహెచ్‌డీ అడ్మిషన్లు చేశారని రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదానికి దిగారు. డబ్బులు తీసుకుని లేని సీట్లను పెంచి అర్హత లేకున్నా వారికి పీహెచ్‌డీ సీట్లు కేటాయించారని మండిపడ్డారు. అసలైన అర్హులకు సీట్లు రాకుండా అమ్ముకున్నారని ఆరోపించారు. పీహెచ్‌డీ అడ్మిషన్లకు టూ మెన్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కేయూ సీఐ రవికుమార్, ఎస్సై బొజ్జ రవీందర్ అక్కడికి చేరుకుని రిజిస్ట్రార్‌తో మాట్లాడి వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

శాయంపేట, అక్టోబర్ 18 : మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. శాయంపేటలో జర్నలిస్టు గన్ను సంతోష్ కుమార్ తల్లి ధనలక్ష్మి మృతి చెందగా, అక్కడికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న మాజీ సర్పంచ్ వలుపదాసు చంద్రమౌళి, పత్తిపాకలో దామెర మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, శాయంపేట, పత్తిపాక గ్రామ అధ్యక్షుడు గాజె రాజేందర్, పసుల ప్రవీణ్, కరణ్ బాబు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
**PLOT FOR SALE**

★ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలి

ఐనవోలు, అక్టోబర్ 18: ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. పార్టీలకతీతంగా గ్రామసభలు ఏర్పాటు చేసిన కమిటీ వేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పార్టీ నాయకులకు కాకుండా అర్హులైన పేదలకు గుర్తించి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, రాజు, పట్టాపురం ఎల్లాగౌడ్, చందు, రవి, మామిండ్ల సంపత్, మాజీ సర్పంచ్ సదానందం మాజీ ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు పాల్గొన్నారు.


కృతికను అభినందిస్తున్న హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఐనవోలు : రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు వెంకటాపురం జడ్పీ పాఠశాల విద్యార్థి కాత కృతిక ఎంపికైనట్లు హెచ్ఎం తాళ్లపల్లి రమేశ్ శుక్రవారం తెలిపారు. హనుమకొండ జేఎన్ఎస్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో కృతిక ప్రతిభ కనబరిచింది. కృతిక, పీఈటీ సుమలతను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆరోగ్య పథకాల లక్ష్య సాధనకు కృషి చేయాలి

వరంగల్, అక్టోబర్ 18 : ప్రభుత్వ ఆరోగ్య పథకాల లక్ష్య సాధన కోసం డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో లలితాదేవి అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానలు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మూడు నెలలుగా ఇంటింటా జ్వర సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులను నియంత్రించామన్నారు. మాతా శిశు సంక్షేమ కార్యక్రమంలో గర్భిణులను 12 వారాల్లోపే గుర్తించి నమోదు చేసి చికిత్స అందించాలన్నారు. ఓపీ అనంతరం వైద్యులు ఉప కేంద్రాల్లో పనితీరును పర్యవేక్షించాలని అన్నారు. టెలీ కన్సల్టెన్సీ, సంజీవనీ సేవలను మరింత మెరుగ్గా అందించాలని సూచించారు. పీవో డీటీటీ కృష్ణారావు, ప్రోగ్రాం అధికారి హిమబిందు, ఎన్‌సీడీ అధికారి ఇఫ్తికార్ అహ్మద్, నాగరాజు, మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, పాల్గొన్నారు.

***అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా రాజేశ్‌కుమార్***

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా కోలా రాజేశ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. మొన్నటి వరకు మెప్మా టౌన్‌ప్లానింగ్ అధికారిగా డిప్యూటేషన్‌పై బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల ఆయనను మాతృశాఖకు బదిలీ చేస్తూ హనుమకొండ డీఎంహెచ్‌వో కార్యాలయ ఏవోగా పోస్టింగ్ ఇచ్చారు.

# మాదిగల ఉద్యోగాలను మాలలకు దోచిపెడుతున్న సీఎం

**ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్**

హనుమకొండ, అక్టోబర్ 18 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల భర్తీచేస్తూ మాదిగల ఉద్యోగ అవకాశాలను మాలలకు సీఎం రేవంత్‌రెడ్డి దోచిపెడుతున్నాడని ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ ఆరోపించారు. శుక్రవారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ అమలు తీర్పు నేపథ్యంలో ఉద్యోగాలు పొంది తాము అభివృద్ధి చెందుతామని ఆశించిన మాదిగ జాతిని నట్టేట ముంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మాలలు కుమ్మక్కయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఈ నెల 26న వరంగల్‌లో మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆ సభ నుంచి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అవుతుందని స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి, ఎంఎస్పీ జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్, మంద రాజు, బిర్రు మహేందర్ పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతల పూడ్చివేత

వేలేరు, అక్టోబర్ 18 : వేలేరు -భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ప్రధాన రహదారిపై గుంతల్లో ఎస్సై అజ్మీరా సురేశ్ మట్టి పోయించి పూడ్చి వేయించారు. ఎల్లమ్మ వాగుపై వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పోసిన మట్టి రోడ్డుపై వర్షాలకు భారీగా గుంతలు ఏర్పడ్డాయి. ఎస్సై పీచర క్రషర్ యాజమాన్యం సహకారంతో మట్టి పోసి గుంతలను పూడ్చివేశారు.

## నాలా ఆక్రమణలపై డ్రోన్‌తో సర్వే

కాజీపేట : మండలంలోని సోమిడి - మడికొండ శివారు పెద్దివాగు నాలాపై నీటిపారుదల శాఖ అధికారులు శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. రెండున్నర కిలోమీటర్లు ఉన్న నాలా ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదులతో డ్రోన్‌తో మడికొండ పెద్ద తూము నుంచి పెద్దివాగు వంతెన, సోమిడిచెరువు వరకు సర్వే చేశారు.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565